గుణము పొదుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు ధర ఉమ్మ
సంజీ గారు పంట్లపొడి
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్టిమంటేక్ — నరముల బలవృద్ధి టానిక్
బిజోలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
జింగోమాలక తైలము
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా ?

VISALAANDHRA Phone No 75301

ఉదయం

Regd No. 203

విశాలాంధ్ర

704708

నేడే ఆఖరిరోజు
పిల్లల పుస్తక ప్రదర్శన
ఎంతో బాగుందని విని రేపు వివరించక్కరలేదు ;
ఈరోజైనా మీ పిల్లలతో వచ్చి చూడండి ;
సాయంత్రం 3 గంటలనుండి
మీ కోసం 10% ప్రత్యేక తగింపు
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2 ఫోన్ : 74949

సంపుటి 23 సంచిక 262 | విజయవార 19-12-73 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

షటూన్నతపథకంపై రాజ్యాంగసవరణబిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఇదిలోతరం

అమూల్ స్ప్రే డబ్బాలు లేవనండి తోడు కావేవాడొస్తాడో, పట్టుకొనే వాడొస్తాడో ఎవరు చెప్పగలరు".

న్యూస్‌ప్రింటు దిగుమతి ఒప్పందాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 18

దీర్ఘకాలిక ప్రాతిపదికపైన ఉన్ను 17 డాలర్ల చొప్పున న్యూస్‌ప్రింటు సరఫరా చేయడానికి వంపిర్తన తెలుపుతూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించినట్లు వచ్చిన వార్తను వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ పి జార్జి నేడు రాజ్యసభలో ధ్రువీకరించారు

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ కెనడా, స్కాండినేవియా, ఉత్తరార్థతో మూడు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకున్నట్లు శ్రీ మహేసింగ్ వర్మ తదితరుల ప్రశ్నలకు మంత్రి సమాధానంగా చెప్పారు కాని ప్రపంచ వ్యాపితంగా నీర్పడిన న్యూస్‌ప్రింటు కొరత, అధిక ధరల దృష్ట్యా 1974 లో ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ అధిక ధరలకు, తిరిగి పంప్రతింపులు జరిపి, కాంట్రాక్టులు జరుదుకోవలసి వచ్చిందని కూడా ఆయన చెప్పారు

పోనియల్ యూనియన్‌తో 1971 జనవరి మే నెలపర్యన్ 22 వెల టన్నుల న్యూస్ ప్రింటు సరఫరాకై ఒక కొత్త కాంట్రాక్టును జరుదుకోవడానికై సంప్రతింపులు జరుగుతున్నాయి అని అన్నారు

పచ్చీసదేండ్లలో కేంద్రపన్నుల్లో రాష్ట్రాలకు రు. 9609 కోట్లు

అరవ అర్థికసంఘం సిఫారసులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం: రుణాల తిరిగి చెల్లింపులో కొన్ని రాయితీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రాలకు వాటాగా కేంద్రం పన్నులలో రు 9 609 కోట్లు యివ్వాలిందిగా అరవ అర్థిక సంఘం చేసిన సూచనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది

అరవ ఫైనాన్స్ కమిషన్ ప్రతిపాదించిన అర్థిక వనరుల జదివీలో ఎన్నులు, ఆదాయపుపన్ను, ఎక్సైజులెవీ, అడిషనల్ ఎక్సైజ్‌డ్యూటీలు, రైల్వే ప్యాసెంజరు టాక్స్, సంపదపన్ను ఎస్టేట్‌డ్యూటీ వగైరాలను చేర్చింది. కార్పొరేట్ టాక్స్‌ను మాత్రం చేర్చలేదు.

ఐదవ ఫైనాన్స్ కమిషన్ సూచించిన రాష్ట్రాలవాటా రు. 6,316 కోట్లు మాత్రమే

పన్నులలో వాటా ఒక్కటే రు 7 039 కోట్లు వుండగా, మిగతా మొత్తం రు 2,010 కోట్లు సహాయక గ్రాంట్లుగా యివ్వబడతాయి

ఐదవ ఫైనాన్సు కమిషన్ ప్రతిపాదించిన వాటాల వంపిణీ సూత్రం ప్రాతిపదికపై రాష్ట్రాలకు వచ్చే ప్రణాళికలో రు 6 874 కోట్లు యివ్వవలసి వుంది

కాని కేంద్ర, రాష్ట్ర వాటాల వంపిణీ సూత్రంలో అరవ ఫైనాన్స్ కమిషన్ కొన్ని మార్పులు చేసినందువల్ల, రాష్ట్రాలకు పై వద్దు క్రింద రు 227 కోట్లు అదనంగా లభిస్తుంది

అయితే, నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు యిచ్చినదు 711 కోట్ల కంటె కొత్తగా సహాయక గ్రాంట్లుగా కొత్తగా యిచ్చే మొత్తం రు 510 కోట్లు గణనీయంగా ఎక్కువేనని చెప్పారు

రుణాల చెల్లింపు

రుణాల చెల్లింపు పద్ధతులు యిచ్చే రాయితీల విషయంలో కమిషన్ చేసిన సూచనను మంత్రివర్గం పూర్తిగా ఆమోదించింది

కమిషన్ చేసిన ప్రతిపాదన, కేంద్రం ఆమోదించిన ప్రతిపాదనల అంతరార్థం రాష్ట్రాలకు యిచ్చిన మొత్తాలను రద్దు చెయ్యడం కాదు. రాష్ట్రాలకు సహాయం లభించవలేందుకునేలాగా కేంద్రానికి చెల్లించవలసిన మొత్తాలపై వ్యవధిని పెంచడం ద్వారా చెల్లింపు నిబంధనలు సులభతరం చేయబడ్డాయి

విపరీతమైన లోటు అర్థిక విధానాలను పూనుకొనుండా, ఐదవ ప్రణాళికాకాలంలో గణనీయమైన స్థాయిలో వనరులను సమీకరించుకోవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది

కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించవలసిన రుణాల విషయంలో పరిశీలన జరపవలసిందిగా కేంద్రప్రభుత్వం పైనాన్సు కమిషన్‌ను అడగడం ఇదే ప్రథమం ప్రస్తుతం పున్న ఋణాలచెల్లింపు నిబంధనలను మార్చవలసిందిగా రాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతూ వచ్చిన దృష్ట్యా, కేంద్రం పైనాన్సు కమిషన్‌కు సైపరంగా తెలియజేసింది

కేంద్ర రాష్ట్ర అర్థిక సంబంధాలను అభివృద్ధి పరచేందుకుగాను అవకాశాలపై అరవ ఫైనాన్స్‌కమిషన్ నివేదికలో ఒక ప్రత్యేకమైన అధ్యాయాన్ని చేర్చింది

ఫైనాన్స్ కమిషన్ నివేదిక లోక్‌సభకుసమర్పణ

అర్థిక మంత్రి శ్రీ వై బి చౌహన్ అరవ ఫైనాన్స్ కమిషన్ నివేదికతో కూడిన నేడు లోక్ సభకు అందచేశారు

ఆంధ్రప్రదేశ్‌కు రు. 776 కోట్లు వాటా

అరవ అర్థిక సంఘం సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

అరవ అర్థిక సంఘం సిఫారుసుల ఫలితంగా ఐదవ ప్రణాళికా కాలంలో కేంద్ర పన్నులనుండి రు 776 01 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు లభిస్తాయి

అరవ అర్థిక సంఘం అంచనా వేసింది

ఆంధ్రప్రదేశ్‌కు లభించే యీ మొత్తంలో రు 510 03 కోట్లు కేంద్రం పన్నులు, సుంకాలలో వాటారూపం రు 245 93 కోట్లు రాష్ట్రాలకుగల కార్పొరేట్ క్రింద యిచ్చే సహాయక గ్రాంటుగాలలో వుంటాయి

ఆంధ్రప్రదేశ్‌కు లభించే మొత్తం అన్ని రాష్ట్రాలకు యిచ్చే దానితో పోల్చినప్పుడు 8 08 శాతం వుంటుంది

ఉత్తరప్రదేశ్‌కు అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువగా అందే రు 1349 00 కోట్లు (14.00 శాతం) తర్వాత బీహార్‌కు 844 కోట్లు (8 49 శాతం) వచ్చిన బెంగాల్‌కు రు 822 93 కోట్లు (8 56 శాతం) అతర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రు 776 01 కోట్లు లభిస్తాయి

అన్ని రాష్ట్రాలకు కలసి మొత్తం రు 2809 61 కోట్లను సహాయక గ్రాంటుగా యివ్వటం జరిగింది ఈ గ్రాంట్ల రేటు యింపు సంవత్సరం సంవత్సరానికి మారుతుంది

అస్సాంకు రు 2 4 53 కోట్లు, బీహార్ రు 108 28 కోట్లు, ఆంధ్రప్రదేశ్, రు 160 36 కోట్లు, జమ్మూ, కాశ్మీర్ రు 173 40 కోట్లు కేరళ రు 208 91 కోట్లు మణిపూర్ రు 114.63 కోట్లు, మేఘాలయ రు 74 67 కోట్లు నాగాలాండ్ రు 128 84, కోట్లు ఒరిస్సా రు 304 73 కోట్లు, రాజస్థాన్ రు, 230 53 కోట్లు త్రిపుర రు 112 06 కోట్లు, ఉత్తర ప్రదేశ్ రు 198 83కోట్లు, పశ్చిమబెంగాల్ రు 214 86 కోట్లు సహాయక గ్రాంట్‌గా యివ్వాలని కమిషన్ కోరింది

ఈ పద్నాలుగు రాష్ట్రాలకు కేంద్రం పన్నుల కోటాను యిచ్చినప్పుడు ఎర్పడే ప్రణాళికేతర లోటును పూడ్చుకునేందుకు సహాయక గ్రాంటుగా రు. 2 07 61 కోట్లను యివ్వటం జరుగుతుంది

రాష్ట్రాల వెనకబాటు ఆధారంగా 25 శాతం, జనభా ప్రాతిపదికగా 75 శాతం నిధులను కేటాయించాలని పథకం సూచించింది ఐదవ అర్థిక సంఘం వెనకబాటుతనానికి 20 శాతపు వెయిటేజ్ యిచ్చింది

హర్యానా, మహారాష్ట్ర, [illegible] రాష్ట్రాలకు ప్రణాళికేతర లోటు [illegible]

ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక రుణ రాయితి

అరవ అర్థిక సంఘం సిఫారుసులకారం రుణాల చెల్లింపు రాయితి ఆంధ్రప్రదేశ్, అస్సాం రాజస్థాన్‌లకు ఎక్కువగా లభిస్తుంది

ఆంధ్రప్రదేశ్‌కు రు 191 20 కోట్లు, అస్సాంకు రు 102 49 కోట్లు రాజస్థాన్‌కు రు. 208 14 కోట్లు రుణ రాయితి లభిస్తుంది

మొత్తం రు 1903 62 కోట్లు రుణ సహాయాన్ని యివ్వాలని అర్థిక సంఘం సూచించింది

బీహార్‌కు రు 131.30 కోట్లు, గుజరాత్ రు. 98 20 కోట్లు హర్యానా రు 33.14 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్ రు 3 07 కోట్లు జమ్మూ, కాశ్మీర్ రు 133 43 కోట్లు కర్నాటక రు 127 04 కోట్లు, కేరళ రు 109.77 కోట్లు, మధ్యప్రదేశ్ రు 87 16 కోట్లు మహారాష్ట్ర రు 66 58 కోట్లు, మణిపూర్ రు 10.41 కోట్లు మేఘాలయ రు. 7 64 కోట్లు, ఒరిస్సా రు 107 32 కోట్లు పంజాబ్ రు 1. 18కోట్లు, తమిళనాడు రు 87 05 కోట్లు త్రిపుర రు 14.30 కోట్లు ఉత్తరప్రదేశ్ 100 77కోట్లు ఎక్కువ బెంగాల్ రు 143 12 కోట్లు లభిస్తాయి

మెంహిత్ సేన్ ప్రసంగం

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన ప్రొఫెసర్ హిరేన్, సోషలిజం పాలనశక్తి భారత్ పోరాటం అన్న అంశంపై డిసెంబరు 19 న లేబర్ బుధవారం సాయంత్రం ఆదుంగిలకు నారాయణగూడ వై ఎం సి ఎ లో శ్రీ మొ [illegible]

న్యూఢిల్లీ డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను పరిరక్షించేందుకు రూపొందించిన షటూన్నతి పథకానికి రాజ్యాంగ రక్షణ కల్పించే రాజ్యాంగ (38 వ సవరణ) బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

అన్ని ప్రాంతాలవారికి సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకై పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు వెనుకబడిన ప్రాంతాల సమతూక అభివృద్ధికి నిధుల కేటాయింపు

బిల్లుకు అనుకూలంగా 311 ఓట్లు, వ్యతిరేకంగా 8 ఓట్లు వచ్చాయి ఆరుగురు ఓటింగులో పాల్గొనలేదు

ముల్కీ నిబంధనలు రద్దుచేసే మరో బిల్లును కూడా సభ ఆమోదించింది

ఓటింగ్‌కు ముందు బిల్లుపై జరిగిన చర్చకు హోంశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ సమాధానమిస్తూ కొంతమంది సభ్యులు లేవనెత్తిన రాజ్యాంగసంబంధమైన అభ్యంతరాలు అవసరమైనవన్నారు ఈరాజ్యాంగ సవరణబిల్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలప్రాథమిక హక్కులను హరిస్తుందని కొంతమంది సభ్యులు అన్నారు ముల్కీ నిబంధనలు ప్రాథమిక హక్కులను హరించవని యీ బిల్లు ఏ విధంగా ప్రాథమిక హక్కులను హరిస్తుందని ఆయన ప్రశ్నించారు

పెద్ద యెత్తున ఆందోళన జరగటానికి ప్రధాన కారణం తెలంగాణా,ఆంధ్రప్రాంత ప్రజలు వేర్పాటును కోరటం కాదన్నారు గతంలో యిచ్చిన హామీలను సక్రమంగా అమలు పరిచినట్లయితే, న్యాయం జరగటంలేదని భావించినందున తెలంగాణా ప్రజలకు అగ్రహం వచ్చింది అదేవిధంగా ఆంధ్ర ప్రాంత ప్రజలు పంచమాత్ర పథకం క్రింద రాజధానిలో కాకుండా రెండవ తరగతి పౌరులు మనుతామని భావించారు అని శ్రీ దీక్షిత్ అన్నారు

రెండు ప్రాంతాల ప్రజలు భావించిన అభ్యంతరాలను తొలగించేందుకు బిల్లు ఉద్దేశించబడింది అన్నారు

రాష్ట్రాన్ని వెంటనే విభజించాలనే కొంతమంది సభ్యుల వాదనను ఆమోదిస్తే అటువంటి డిమాండ్ కర్నాటక తదితర రాష్ట్రాల నుండి కూడా వస్తుందన్నారు

కొంతమంది మిసహా దాదాపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సభ్యులు పథకం పట్ల హర్షం ప్రకటించింది శ్రీ దీక్షిత్ అన్నారు ఆంధ్ర వదేశ్ ప్రజలు అవేదనను, ఆందోళనను అనుభవించారని వారిక్షేమం శాంతి కోరుకుంటున్నారని అన్నారు

ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించాలని ఎలకు శ్రీ దీక్షిత్ విజ్ఞప్తి చేశారు

బిల్లును ఎంపికప్రాయానికి పంపించాలని, పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీకి పంపించాలని తెలంగాణా ప్రజాసమితి సభ్యుడు శ్రీ యస్ బి గిరి ప్రవేశపెట్టిన సవరణలు మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది

బ్లాకువారి చర్చ సందర్భంగా సభ మూడు అధికార సవరణలు ఆమోదించింది సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ మధులిమాయే ప్రవేశపెట్టిన అనేక అనధికార సవరణలను తిరస్కరించింది

పంత్ ప్రసంగం

బిల్లుపై జరిగిన చర్చలో ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె సి పంత్ జోక్యం చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలలో క్రింది ఉద్యోగాలు స్థానికులకే లభించాలనే మాతన సూత్రాన్ని గట్టిగా బలపరిచారు

శ్రీ పంత్ హోంశాఖమంత్రిగావున్న సమయంలో షటూన్నతి పథకంరూపొందించే తర్వాతలో కీలక పాత్రను నిర్వహించారు.

స్థానిక ప్రజలకే కొన్ని ఉద్యోగాలను రిజర్వు చేసేందుకు జిల్లాస్థాయిలో యిన్నటికే ఎర్పాట్లుచేయటం జరిగిందని అన్నారు రాజ్యాంగ సవరణబిల్లులో ఏర్పాట్లను చట్ట బద్ధమయిన రక్షణ కల్పిస్తుందన్నారు

స్థానికులకే మొత్తం ఉద్యోగాలు రిజర్వు చేయటం జరుగుతుందని యీ బిల్లు ఉద్దేశం కాదన్నారు ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో జరిపేలాను కూడా బిల్లు అవకాశం కల్పిస్తుందని శ్రీ పంత్ తెల్పారు

ప్రాంతీయ అవసరాలను తొలగించేందుకు బిల్లు దోహదం చేస్తుందని వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి అవసరమయిన అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నాయని తెల్పారు

ఆంధ్రప్రదేశ్ విభజన దేశంలోని యితర ప్రాంతాలకు కూడ అటువంటి ఆందోళనకు దోహదంచేస్తుం దన్నారు

బిల్లుపుపతిపాదించటానికి ప్రారంభంలో శ్రీ యస్ బి గిరి, శ్రీ మధులిమాయేలు అభ్యంతరాలు చెప్పారు అయితే డిప్యూటీ స్పీకర్ శ్రీ జి జి స్వెల్ అభ్యంతరాలను త్రోసిపుచ్చుతూ సభ్యులు తర్వ సందర్భంగా ఆ అంశాలను ప్రస్తావించవచ్చునన్నారు

తర్వలో మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ బి నర్సింహారెడ్డి పాల్గొంటూ బిల్లు పట్ల హర్షం ప్రకటించారు అయితే ముల్కీ నిబంధనలలోని కొన్ని అంశాలు ప్రస్తుత బిల్లులోకూడా వుండటం వివారకరమన్నారు

కాంగ్రెసుసభ్యులు శ్రీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద యెత్తున సహాయంచేయాలని కోరారు ఈ సందర్భంగా రాయలసీమను నిర్లక్ష్యం చేయటాన్ని ఆయన ప్రస్తావించారు ఏకైక్య రాష్ట్రంలోనే వెనుకబడిన వర్గాల ప్రాంతాల ప్రయోజనాలు రక్షింపబడతాయన్నారు

జనసంఘ సభ్యులు శ్రీ జగన్నాథరావు జోషి మాట్లాడుతూ బిల్లు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు రెండింటిని సంతృప్తి పరచదన్నారు తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని కనుక్కున్నందుకు అభిప్రాయ సేకరణ చేయాలని సలహా యిచ్చారు

ప్రభుత్వోద్యోగాలకై వేర్పాటుఆందోళనలు

తిరుపతిలో శ్రీ వెంగళరావు విమర్శ

తిరుపతి, డిసెంబరు 18 పత్యుడు శ్రీ వి. [illegible] సుబ్బారామిరెడ్డి, [illegible]

కేవలం వెయ్యి ప్రభుత్వ ఉద్యోగాల కోసం మేమంతా ఆందోళన చెందవలసి వస్తున్నదని పాగింద బడింపనీ అది రాష్ట్రానికెంతో నష్టం తెచ్చిపెట్టిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు

నిన్న ఇక్కడ ఆయన పత్రికల వారితో మాట్లాడారు. ఈ అనవసరమయిన ఆందోళనవల్ల ఆంధ్రప్రాంతంలో ఎర్పడిన వెనకొల్పుదానికి చాలమంది పారిశ్రామికవేత్తలు ఇంకా తటపటాయిస్తున్నారని చెప్పారు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా చేస్తానని హామీఇచ్చారు ప్రభుత్వంతో సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు

నిన్న ఉదయం ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు శ్రీ గోపాలనాయుడు చిత్తూరు ఎం ఎల్ సి శ్రీ పి రామగోపాలనాయుడు రమ అనుచరవర్గాలతో సభా స్వాగతం ఎలికారు మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్ నాదముని రెడ్డి శాసన మండలి సభ్యుడు శ్రీ గురవారెడ్డి శ్రీ పి అన్నారావు కూడా స్వాగతం చెప్పారు

జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు ప్రభుత్వాధినేత కార్యకలాపాలలో జోక్యం చేసుకోరాదనీ ఏపార్టీలు తిరస్కరిస్తాయనీ అదికారులపై విమర్శలు చేయద్దని ఆయన కార్యకర్తలకు చెప్పారు.

చెరకు ఉత్పత్తిదార్లకు శ్రీ వెంగళరావు కలుగుతున్నారు రవాణాఖర్చులుకాక ఉన్నుకు రు 110 రేటు ఉండాలని అంగీకరించారు.

కాళహస్తిలో

అంతకుముందు ఆయన కాళహస్తి ట్రావెలర్స్ బంగళాకు వచ్చినపుడు జిల్లా కాంగ్రెస్ నాయకులంతా స్వాగతం ఎలికారు

మాజీ పార్లమెంటు సభ్యుడు ఎస్ పి వంగలరాయనాయుడు, మాజీ శాసనసభ్యుడు ఆర్ నాదమునిరెడ్డి దశరథరామిరెడ్డి (ఎం ఎల్ సి) యాచేంద్ర (వెంకటగిరి రాజా), శ్రీ కాళహస్తీ దేవస్థానం మహా కుంభాభిషేకం కమిటీ అధ్యక్షులు శ్రీ పి ఆర్ మాధవరావు, మాజీ శాసన సభ్యుడు శ్రీ గోపాలనాయుడు చిత్తూరు ఎం ఎల్ సి శ్రీ పి రామగోపాలనాయుడు రమ అనుచరవర్గాలతో స్వాగతం ఎలికారు మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్ నాదముని రెడ్డి శాసన మండలి సభ్యుడు శ్రీ గురవారెడ్డి శ్రీ పి అన్నారావు కూడా స్వాగతం చెప్పారు

జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు ప్రభుత్వాధినేత కార్యకలాపాలలో జోక్యం చేసుకోరాదనీ ఏపార్టీలు తిరస్కరిస్తాయనీ అదికారులపై విమర్శలు చేయద్దని ఆయన కార్యకర్తలకు చెప్పారు.

చెరకు ఉత్పత్తిదార్లకు శ్రీ వెంగళరావు కలుగుతున్నారు రవాణాఖర్చులుకాక ఉన్నుకు రు 110 రేటు ఉండాలని అంగీకరించారు.

ముజఫర్ అహ్మద్‌స్మృతి

కలకత్తా, డిసెంబరు 18

మార్క్సిస్టుపార్టీ అగ్ర నాయకులలో ఒకరైన ముజఫర్ అహ్మద్ నేటి ఉదయం ఇక్కడ మరణించారు

ఆయన వయసు 85 సంవత్సరాలు. చాలకాలంగా జబ్బుతో బాధపడుతున్నారు. గత ఏ ప్రిల్‌లో న్యుమోనియాతోంలో చేరారు.

భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో ఆయన ఒకరు సాంప్రదాయ్‌లో 1889 ఆగస్టులో ఆయనజన్మించారు 1920వశకంలో "మజ్దూర్ అండ్ పెజెంట్స్ పార్టీ" నిర్మాణంలో ఒకరు 1928 29 లో ఎ ఐ టి యు సి ఆధ్యక్షులు 1946 లో అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షులవికి ఎన్నికయ్యారు.

1918 1929 లో జైలుశిక్ష అనుభవించారు తర్వాత 1924 కాన్పూరు కమ్యూనిస్టు కుట్రకేసులో జైలుకు వెళ్ళారు. ముజఫర్ ఖ యావజ్జీవ కారాగార శిక్ష పడింది అప్పీలుపై అది మూడేళ్ళ కఠిన శిక్షకు తగ్గింది స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసు ప్రభుత్వం అయనను మూడేళ్ళకు పైగా నిర్బంధించింది.

1920 లో ఆయన ప్రఖ్యాత బెంగాలీ అభ్యుదయ కవి నజ్రుల్ ఇస్లామ్‌తో కలిసి నవయుగ పత్రికకు సంపాదకత్వం వహించారు. తర్వాత వర్కర్స్ అండ్ పెజెంట్స్‌పార్టీ ఎ తీకలు లంగార్ 1ణవాణీ నడిపారు.

బెంగాల్ రైతు సమస్యలపై గ్రంథాలు రాశారు ఇంకా కవి నజ్రుల్ ఇస్లాం తాత కాలు' బంత కమ్యూనిస్టుపార్టీ ఎస్సు డిన సంవత్సరాలు, 1921 లో "భారత కమ్యూనిస్టుపార్టీ ఎదిగిన్నాలలో ఏర్పాటు" అదే గ్రంథాలు రాశారు

పార్టీ చీలిక తర్వాత మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఎన్నికయ్యారు

లోక్‌సభ శ్రద్ధాంజలి

ముజఫర్ అహ్మద్ కు శ్రద్ధాంజలి పలికిన్తూ లోక్‌సభ నేడు కొంతసేపు మౌనం పాటించింది

ముజఫర్ అహ్మద్ అడ్డుగున వతి ఉన్న వారి కోసం కృషి చేశారు ఆయన గొప్ప స్వాతంత్ర్య వీరుడు యోధుడు. పాలితిపరుడు అయిన మంగంలో దేశం ఒక అగ్ర నాయకుణ్ణి కోల్పోయింది" అని స్పీకర్ శ్రీ ధిల్లాన్ అన్నారు

బొంబాయిలో

బంద్ సందర్భంగా హింసాయుత ఘటనలు

అయిదు చోట్ల సబర్బన్ రైళ్ళపై దాడులు, ఒకచోట పోలీసు కాల్పులు

బొంబాయి, డిసెంబరు 18

మహారాష్ట్ర కర్నాటక సరిహద్దు వివాదాన్ని తలపెట్టిన బొంబాయి బంద్ హింసాయుతరూపం దరించింది రైళ్ళ రాకపోకలు నిలుపుచేసే పేరిలో కొంతమంది దుండగులు ఎలక్ట్రిక్ సబర్బన్ రైళ్ళ కోచ్‌లను తగులబెట్టేందుకు 5 చోట్ల ప్రయత్నించారు

ఉత్తర బొంబాయిలోని ఎనిమిదో రైల్వే స్టేషన్‌పై కొంతమంది దాడి చేయటంతో రైల్వే రక్షణదళానికి చెందిన ఒక సైనికుడు కాల్పులు జరిపాడు కాల్పులలో ఒకరు గాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి

దహిసరకాంపు హింసాయుత చర్యలు ప్రారంభం కావటంతో సెంట్రల్, ఎక్కువ రైల్వే అధికారులు సబర్బన్ రైళ్ళను రద్దు చేశారు

ఎక్కువ రైల్వేలో ఒక మూడవ తరగతి రైలు లోగికి కొంతమంది దుండగులు విప్పు పెట్టారు మంటలనుంచి తప్పించుకునేందుకు పెట్టెలో నుంచి బైటకు దూకిన ఒక వ్యక్తి గాయపడ్డాడు

వివిధ ప్రాంతాలలో 5 సబర్బన్ రైళ్ళపై దాడులు జరిగినట్లు అధికారులు చెప్పారు

బంద్ పిలుపును బి పి సి సి జనసంఘ్, సోషలిస్టుపార్టీలు కూడా బలపరచాయి

రైళ్ళ రాకపోకలను ఎలుపుచేసే పేరుతో రెండు రైల్వే కోచ్‌లను ఆందోళనాకారులు దగ్ధం చేశారు

అంధేరీ ప్రాంతంలో ఒక హోటల్‌ను తగులబెట్టేందుకు జరిపిన యత్నాలను పోలీసులు విఫలం చేశారు

బస్సులు లారీలు పూర్తిగా నిలుపు చేయడ్డాయి అయితే రైళ్ళ రాకపోకలు సాధారణం కొంత ఆలస్యంగానైనా జరుగుతున్నాయి రైల్వే స్టేషన్లలోనే ప్రజలను వెళ్ళిపోమనండా కవిసిన కార్యకర్తలు పికెటింగ్ జరుపుతున్నారు

ముందు జాగ్రత్త చర్యగా గత అర్ధరాత్రి నుండి పోలీసులు 65 మందిని అరెస్టుచేశారు నగరంలోని అనేక పారశాలలు, కళాశాలలు మూసివేయబడ్డాయి

అనేక తోళ్ మిల్లులు కూడా మూత వడ్డాయి 25 శాతం మంది కార్మికులు విధులకు హాజరయ్యారు

ఎరువుల ఫ్యాక్టరీలకు జపాన్ సాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

భారతలో ప్రభుత్వరంగంలో నెలకొల్పబడనున్న మూడు ఎరువుల ఫ్యాక్టరీల కయ్యే విదేశీ మారక ద్రవ్య వ్యయంలో రు 98 7 కోట్ల మేరకు భరించేందుకు జపాన్ తన అంగీకారాన్ని తెలిపింది

ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో అర్థికమంత్రి శ్రీ వై బి చౌహాన్ తెలియచేశారు

ఇదే విషయాన్ని లోక్‌సభలో పెట్రోలియం రసాయనాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పానేపాకా [illegible] తెలిపారు

అయిదవ ప్రణాళికలో

సింగరేణి గనుల్లో ఉత్పత్తి లక్ష్యం 120 లక్షలటన్నులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

5 వ ప్రణాళికలో సింగరేణి కాలరీస్ ఉత్పత్తి ప్రస్తుత 97 లక్షల 60 వేల టన్నులనుండి 1 కోటి 20 లక్షల టన్నులకు పెరుగుతుంది

దీనికి రు 60 కోట్లు ఖర్చవుతుంది కాలరీస్ విస్తరణ, దానికి రు 32 కోట్లు ఆర్థికసాయం చేసే పథకాన్ని కేంద్రమంత్రి వర్గం నేడు ఆమోదించింది దీ దాపు రు 27 కోట్లు రుణాలుగా మిగతా మొత్తం పేరు పెట్టుబడిగా ఇవ్వబడుతుంది

సింగరేణి కాలరీస్‌కు అంతరంగిక వనరులద్వారా రు 13కోట్లు లభిస్తుంది మిగతా మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది

పేరు పెట్టుబడిని 49 శాతం మంది 50 శాతానికి పెంచాలని ఒక సూచన వచ్చింది కాని దీనివల్ల లాభం ఏమీ లేదని ఉక్కు గనుల మంత్రిత్వశాఖ భావిస్తోంది

భారత సేవక్ సమాజ్

భారత సేవక్ సమాజ్ వ్యవహారంలో కపూర్ కమిటీ నివేదికను మంత్రివర్గం పరిశీలించింది తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆ యా మంత్రిత్వశాఖలను కోరింది

న్యాయమూర్తి కపూర్ నాయకత్వాన ఉన్న కమిటీకి ఈ నివేదికను అరునెలల్లో ఇవ్వాలని చెప్పగా రెండున్నర సంవత్సరాలు జాప్యం చేసింది

ఆదాయపు పన్ను బకాయిల రద్దు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

బకాయిలుగా ఉన్నవాని కిసార్థ్యతగల సంస్థాలలో మాత్రమే ఆదాయపు పన్నులను రద్దుచేయటం జరుగుతుందని నేడు రాజ్యసభలో అర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ గణేష్ తెలియచేశారు.

అన్ని సమస్యల పరిష్కారం తర్వాతనే

భారత్, పాక్ దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ముఖ్య విషయాల పరిష్కారం కాక ముందే పాకిస్తాన్‌తో భారత్ దౌత్య సంబంధాలు ప్రారంభించడమంటే లోటు పాట్లను పైకి కప్పిపెట్టడమేనని భారత్ భావిస్తోంది

విదేశాంగశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం నేడిక్కడ జరిపిన150నిముషాల సమావేశంలో ఈ అభిప్రాయం వ్యక్తమయింది భారతప్రభుత్వం కూడా పాక్ ప్రధాని భుట్టో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రస్తావన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చింది.

రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలకు భారత్ సాధ్యమైనదంతా చేసింది ఈ విషయమై భారత్ తీసుకున్న ప్రతి చర్యలో ఎదురవుతున్నట్లుగా ఆ భావనపై బ్రెజ్నెవ్ ఎలానే శ్రీమతి గాంధీ సహాపాన్ని, దూర ఎర్పటన సందర్భంగా సమగ్రమైన చర్చ యవడింది

ఇటీవల బోలియట్, తెకొస్లవేకియా నాయకులు బ్రెజ్నెవ్ హుసాక్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఎర్యటనలు ఎత్తి చూపియా ఎస్తితి జెనీవా శాంతి మహాసభ అనకాశాలను కూడా సమావేశం చర్చించింది

మూడో సమస్యపై సమగ్రచర్చ జ

విశాలాంధ్ర

1973 డిసెంబరు 19 బుధవారం

బొగ్గుకొరత : పుగాకు రైతుల ఆందోళన

బొగ్గు కొరత మూలంగా పుగాకు రైతాంగం పడుతున్న యిబ్బందులు, యమయాతనలు చూస్తే వాణిజ్య పంటలను పండించే రైతులపట్ల ప్రభుత్వం వహిస్తున్న శ్రద్ధ యెమిటో, యిస్తున్న ప్రోత్సాహం ఎలాంటిదో స్పష్టంగా అర్థం అవుతుంది

వర్జీనియా పుగాకు పంట విస్తీర్ణం ప్రతి సంవత్సరం పెరుగుతున్న విషయం ప్రభుత్వ లెక్కలలో నేవుంది రాష్ట్రంలో దాదాపు 30 వేల బ్యారన్లు వున్నాయి పుగాకు "క్యూరింగు"కు సాలీనా 15 వేల వ్యాగన్ల బొగ్గు కావాల్సి వుంటుంది కాస్తీ ఈ సంవత్సరం రైతులకు మూడోవంతు బొగ్గుకూడా లభించలేదు ధరకూడా మండిపోతున్నది అనేకమంది రైతులు రాకుండుండం, కొత్తగూడెం బొగ్గు గనులవరకు వెళ్ళి ఆశోపహతులై వచ్చారంటే బొగ్గు కొరత ఎంత తీవ్రంగావుందో తెలుస్తుంది బొగ్గు గని అధికారులుగానీ, బొగ్గు రవాణాకు వ్యాగన్లసరఫరా విషయంలో రైల్వే అధికారులుగానీ ఏమాత్రం సహకరించడం లేదు

డబ్బు చెల్లించిన ఒకటిన్నర మాసాల తర్వాతనే బొగ్గు సరఫరా చేస్తామని గని అధికార్లు అంటారు అలా యిచ్చేబొగ్గును తీసుకెళ్ళటానికి వ్యాగన్లు సరఫరా చేయలేమని రైల్వే అధికార్లు అంటున్నారు పైగా బొగ్గు డీలర్లకు మంచిబొగ్గు, రైతులకు నాసిరకం బొగ్గు సరఫరాచేస్తూ వివక్షత కూడా ప్రదర్శిస్తున్నారు బొగ్గు రవాణాకు కేటాయించిన వ్యాగన్లను రైల్వేశాఖ ఇతరత్రా వినియోగానికి రైల్వే అధికారుల పూనుకుంటున్నారు ఈ అధికారుల చర్యలు గోరుచుట్టుమీద రోకటిపోటు గాక మరేమిటి? అత్యంత కీలక సమయాల్లో తమ అస్తవ్యస్త చర్యల మూలంగా పుగాకురైతు ఎంత ఆందోళన చెందుతున్నాడో, ఆవేదన పడుతున్నాడో అర్థం చేసుకొన్న అధికారులు యిలాంటి ముందుచూపులేని పనులకు పాల్పడరు బొగ్గుధర యిబ్బడి ముబ్బడిఅయ్యే పరిస్థితులను కలిగించరు బొగ్గుకోసం మధ్యప్రదేశ్ లాంటి దూర రాష్ట్రాలకు రైతులు వెళ్ళవలసిన దుస్థితి తెచ్చిపెట్టరు.

పచ్చి ఆకు కొట్టిన తరువాత ఒక్క రోజు అయినా క్యూరింగులో ఆలస్యం జరిగితే సంభవించే నష్టం అంతాయింతా కాదు ఇతర వాణిజ్య పంటలకు పుగాకుకు వున్న తేడా యిదే

బొగ్గు కొరతకు గనుల శాఖ కారణమా, రైల్వే శాఖ కారణమా అన్న మీమాంసలో పుణ్యకాలం కాస్తా గడిచిపోక ముందే సాలీనా 50 కోట్ల విదేశీ మారక ద్రవ్యంతోపాటు 150 కోట్ల రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని సంపాయించే యీ వాణిజ్య పంట పట్ల ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొని రైతులకు సకాలంలో సక్రమమైనధరకు బొగ్గు సరఫరాచేయాలి

ఐదవ ప్రణాళికపై మిన్హాస్ వైఖరి ఖండన

రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశంలో ప్రణాళికా మంత్రి ధార్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రణాళికా సంఘంలో మెజారిటీ అభిప్రాయానికి వ్యతిరేకంగా ఐదవ ప్రణాళిక నిమ్నదశకు చేరుకుందని వారించే ఒకే ఒక వ్యక్తికి బాధపడు ప్రణాళికామంత్రి శ్రీడి పి ధార్ నేడు తీవ్రంగా విమర్శించారు

రాష్ట్ర కార్మిక మంత్రుల చివరి సమావేశంలో ధార్ ప్రసంగిస్తూ ప్రణాళికా సంఘంలోని అత్యధిక సంఖ్యాక సభ్యులు తీర్మాన పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం లేదా? అని ఆయన ప్రశ్నించారు

సంవత్సర ప్రణాళికలో వార్షిక అభివృద్ధి రేటు 5.5 శాతం కంటే తక్కువ వుండాలని వారించి ఆ అభిప్రాయభేదాల కారణంగానే శ్రీమతి యస్ మిన్హాస్ ప్రణాళికా సంఘ సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే

కనీస అభివృద్ధి రేటు తప్పనిసరిగా 6.0 శాతం లక్ష్యంగా వుండాలని యిటీవల జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ధార్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వాక్కు చెప్పడంద్వారా మిన్హాస్ వాదాన్ని త్రోసిపుచ్చినప్పటికి, నేడు ప్రణాళికా మంత్రి తన ప్రసంగంలో నేరు పెట్టకుండానే మిన్హాస్ వాదనను మరింత తీవ్రంగా విమర్శించారు. అంతేకాక, మిన్హాస్ వాదనను గుడ్డిగా అంగీకరిస్తూ కొన్ని ఎత్తిపొడుపు చేసిన ప్రకటనలను కొన్ని వరాల వాగ్దానాలు తెలిపిన అభిప్రాయాలను ఆయన చూర్చారుబట్టారు

ప్రణాళికను వాయిదా వెయ్యాలనీ, లేదా ప్రణాళిక చిన్నదిగా వుండాలని యిచ్చే సలహాలు విరాకకోరుకున్న సంప్రదింపులు చేసినట్లయితే అర్థికవిషయాల్లో తగినంతవిజ్ఞత అట్టివారిలో లోపించిందని ధార్ అన్నారు

అర్థవనరల వనరులు ఎక్కువగా లభించే అట్లు చెయ్యడం తక్షణావసరమనీ, అభివృద్ధి చెందుతున్న జనాభా అవసరాలదృష్ట్యా, వార్షిక అర్థికాభివృద్ధి రేటు 5.5 శాతం నిర్వహించుకోవాల్సియుంటుందనీ ఆయన అన్నారు

ఆర్థిక వనరుల సమీకరణ ప్రధాన సమస్యగా వుందనీ,

సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్

2A/3, కుందన్ మాన్షన్, అసఫాలీ రోడ్, న్యూఢిల్లీ-110001

(కార్మిక, పునరావాస మంత్రిత్వము)

కార్మిక, ఉపాధి శాఖ

అడ్వర్టయిజ్‌మెంటు నెం 26/73 నిబంధంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో ఎక్కడైతే లేదా రిజిస్టరయ్యారో లేదా రిజిస్టరు చేయించుకున్నారో అక్కడ అభ్యర్థియ్యే/కాపీ చేయబడిన నిర్దేశిత నమూనా పారాలలో ఈ క్రింద ఉదహరింపబడిన పోస్టులకు 31-12-1973 లోగా అప్లికేషన్లు కోరబడుచున్నవి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా కాకుండా అందిన దరఖాస్తులు స్వీకరింపబడవు ప్రభుత్వోద్యోగాల్లోవున్నవారు ఆయా నిర్దేశిత పద్ధతుల్లో సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, 2A/3, కుందన్‌మాన్షన్, అసఫాలీరోడ్, న్యూఢిల్లీ-110001 కి దరఖాస్తు పెట్టుకోవాలి ఈ విషయమై అడ్వాన్సు కాపీలుగాని, ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలుగాని అనుమతింపబడవు కేంద్ర ప్రభుత్వ సంస్థలచే ఇంటర్వ్యూకై ఎంపికబడిన షెడ్యూల్డు కులాలు/తెగల అభ్యర్థులకు నిబంధనలమేరకు ప్రయాణపుభత్యం చెల్లింపబడును ఈ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలోపాడా 5 ఏండ్లు సడలింపబడును మాజీ సైనికోద్యోగులు వగైరాలకు నిబంధనల్లో పేర్కొన్న ప్రకారం సడలింపు వుంటుంది. ప్రతిపోస్టుకూ అడ్వర్టయిజ్‌మెంటు నెంబరు పోస్టు సీరియల్ నెంబరు ఉదహరిస్తూ విడివిడిగా దరఖాస్తులు పెట్టుకోవాలి అన్ని విధాలా అర్హతలు లేనివారు దరఖాస్తులు పెట్టుకోరాదు.

ఫిలింస్ డివిజన్, బొంబాయి

1 ఇద్దరు ఫిలిం చెకర్స్: (ఒకటి షెడ్యూల్డు కులాలు ఒకటి షెడ్యూల్డు తెగలకు) వేతనం రు 9-110 వయస్సు 25 సంవత్సరాలు అర్హతలు (1) మిడిల్ స్కూలు స్టాండర్డు పాసై అయి వుండాలి (2) ఫిలిం చెకింగ్ పనిలో అనుభవం

లీగల్ ఎఫెయిర్స్ శాఖ, న్యూఢిల్లీ

2 ఇద్దరు కోర్టు క్లర్కులు (షెడ్యూల్డు తెగకులకుమాత్రమే) వేతనం రు. 110-180 వయస్సు 18-25 సంవత్సరాలు అర్హతలు. (1) కనీసం మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైనది (2) హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేస్తున్న అటార్నీ లేదా అడ్వొకేట్ ఆఫీసులో కనీసం రెండు సంవత్సరాల అనుభవం లేదా హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ఆఫీసుల్లో రెండు సంవత్సరాల పని అనుభవం (3) సుప్రీంకోర్టు లేదా హైకోర్టులో లిటిగేషన్‌కు సంబంధించిన వ్యవహారాలు తెలిసి వుండాలి దీనికి సంబంధించిన విషయాంశాల కోర్టులకు హాజరయ్యే అడ్వొకేట్‌లకు అవసరమైనసహాయం అందించేయగలిగి వుండాలి (4) వికలురుకు 30 ఎకరాలు ఇంగ్లీషు టైపు చేయగల అర్హత కలిగి వుండాలి లాలో డిగ్రీ వాంఛనీయం ఎనిమిదేళ్లు కలకత్తా

రోటు షెడ్యూల్డు తెగకుచెందిన వారు లభ్యంకాని పక్షంలో పైవారిలో ఒక పోస్టును షెడ్యూల్డు కులాల లేదా షెడ్యూల్డు కాని కులాలకు చెందినవారిని భర్తీ చేయడం జరుగుతుంది.

భారత భూగర్భ సర్వే శాఖ, నాగ్పూర్.

3 14 మంది సర్వేయర్లు (జూనియర్) (ఇందులో నాలుగు షెడ్యూల్డు కులాలు, రెండు షెడ్యూల్డు తెగల, ఒకటి మాజీ సైనికులకు) వేతనం. రు 150-240 వయస్సు 18 25 సంవత్సరాలు అర్హతలు: (1) సర్వే చేయు అర్హత గుర్తింపు పొందిన సర్టిఫికేట్ వుండాలి (మెట్రిక్యులేషన్ తరువాత రెండు సంవత్సరాల కోర్సు) (2) సర్వేలో ఒక సంవత్సరం అనుభవం లేదా డిప్లోమాలైన్, కంటూర్ మాపింగ్ తదితర వానిని వినియోగించగల అనుభవం వుండి సర్వేలో డిప్లొమా కలిగి వుండాలి

ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ సిస్టమ్స్, సికింద్రాబాదు-15

4 ఒక టెక్నికల్ సూపర్వయిజరు గ్రేడ్ III (షెడ్యూల్డు తెగలవారికి) వేతనం: రు 110 240 డిప్లొమా హోల్డర్లకు, మరియు రు. 150-240 పట్టభద్రులకు వయస్సు 18-33 సంవత్సరాలు అర్హతలు (1) ఎలక్ట్రికల్/మెకానికల్/ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా, లేదా సివిల్ టెక్నికల్ మేకెట్‌లు అప్పనరగా సైట్‌లో డిగ్రీ వాంఛనీయం

ప్రకాశన్ విభాగ్, సూచనా ఔర్ ప్రసారన్ మంత్రాలయ న్యూఢిల్లీ

5 ఇద్దరు సర్వే అసిస్టెంటులు వేతనం రు 210 420 వయస్సు పరిధిలో చేరి కాలంనాటికి 30 సంవత్సరాల లోపు ఉండాలి అర్హతలు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైనది ప్రదర్శనలు, యితర ప్రచార సాహిత్యం అమ్మకం ప్రచారంలో ఏదైనా ప్రదర్శన లేదా వాణిజ్య ప్రదర్శన సంస్థలో మూడు సంవత్సరాల అనుభవం ఇంగ్లీషు, హిందీ అనర్గళంగా మాట్లాడగలిగి వుండాలి డిగ్రీ వాంఛనీయం

డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం, న్యూఢిల్లీ

6 ఇన్వెస్టిగేటర్లు (మెకానికల్, ఎంక్వైరీస్, కెమికల్స్, హోసైరీ, గ్లాస్ అండ్ సిరామిక్స్, ఎలక్ట్రికల్, మెటలర్జీ, లెదర్ అండ్ ఫుట్‌వేర్, మెటల్ ఫినిషింగ్) వేతనం: రు 210 420 వయస్సు: 20-25 సంవత్సరాలు అర్హతలు. ఇన్వెస్టిగేటర్లకు (మెకానిక్) (1) మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా, 2) డిప్లొమాహోల్డర్లైతే ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవంవుండాలి ఎలక్ట్రికల్ కోర్సు: (1) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా (2) డిప్లొమా హోల్డర్లైతే ఒక సంవత్సరం ప్రాక్టికల్ అనుభవం ఎలక్ట్రానిక్స్ కోర్సు (1) ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ/డిప్లొమా లేదా దానికి సమానమైనది (11) డిప్లొమా హోల్డర్లైన వక్షంలో తేలిక రకమైన ఎలక్ట్రానిక్స్ యంత్రాలు మరియు పరికరాలు/రేడియోలు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో మూడు సంవత్సరాల అనుభవం మెటలర్జీకోర్సుకు (1) మెటలర్జీలో డిగ్రీ/డిప్లొమా లేదా దానికి సమానమైనది డిప్లొమా హోల్డర్లైన వక్షంలో పాండ్రిసని/హీట్ ట్రీట్‌మెంటులో దాదాపు ఒక సంవత్సరం పని అనుభవం కెమికల్ కోర్సుకు: కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేదా కెమికల్ ఇంజనీరింగ్‌లో ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ డిగ్రీ, లేదా దానికి సమానమైన యితర డిగ్రీతోపాటు డ్రగ్స్, ఫార్మాస్యూటికల్, ఫైన్ కెమికల్, సెయింట్సు మరియు వార్నిష్, ఆయిల్స్ ఫ్యాట్స్ మరియు ఎబ్బులు అగ్గిపెట్టెలు, రబ్బరు మరియు ప్లాస్టిక్స్, డైస్టఫ్స్ ఆర్గానిక్ కెమికల్స్ లేదా యితర సంబంధమైన వృత్తులలో అనుభవం లెదర్ మరియు ఫుట్ వేర్ కోర్సు లెదర్ / ఫుట్‌వేరీలో డిగ్రీ / డిప్లొమా టెక్నాలజీతోపాటు దర్శుపుఎరిలోనూ మరియు ఫుట్ వేర్) / స్పోర్ట్సు వస్తువులు తత్సంబంధమైన తయారీలో అనుభవం. గ్లాస్ మరియు సిరమిక్స్ కోర్సు గ్లాస్/సిరమిక్స్‌లో డిగ్రీ/డిప్లొమా లేదా దాని సమానమైనది మరియు గ్లాస్, గ్లాస్ వేర్, టేబుల్ గ్లాస్‌వేర్, మరియు తత్సంబంధమైన ఉత్పత్తులు/ పాటరీ, పోర్సిలిన్, ఇన్సులేటర్స్ క్రోకరీ మరియు యితర సిరమిక్ వేర్స్, మెటల్ ఫినిషింగ్ కోర్సు కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేదా దానికి సమానమైనది మరియు ప్లేటింగ్ యిండస్ట్రీలో రికెల్, కాపర్, క్రోమియం, సిల్వర్ మరియు కాడ్మియం/ఎనోడైసింగ్, ప్లేటింగ్‌అనుభవం

హోజైరీకోరకు: టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిగ్రీ/ డిప్లొమా లేదాహోజైరీ టెక్నాలజీ లేదా దానికి సమానమైనది (11) డిప్లొమా హోల్డర్లయితే హోజైరీ తయారీలో ఒక సంవత్సరం అనుభవం

జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మద్రాసు-4

7. ఒక రైడ్రెరిడుర్ వేతనం: రు 210 42 వయస్సు 25 సంవత్సరాల లోపు. అర్హతలు (1) డ్యాడుర్స్ డిగ్రీ (11) లైడ్రెరిడుర్‌షిప్‌లో డిగ్రీ లేదా డిప్లొమా (111) ఇంగ్లీషులోనూ కనీసం ఒక మోడరన్ యూరోపియన్ భాషలో విషయ నిర్వహణకు అవసరమైన మేరకు పరిజ్ఞానం వాంఛనీయం మోడరన్ సైంటిఫిక్ లైబ్రరీ సూపర్వయిజు జరీ వర్క్‌లో ప్రాక్టికల్ అనుభవం

పోర్టుహెల్త్ ఆర్గనైజేషన్, బొంబాయి-1

8 ఒకరేడియోగ్రాఫర్: (షెడ్యూల్డు తెగకు) వేతనం: రు 150-300 వయస్సు 25 సంవత్సరాలలోపు అర్హతలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైంది (11) గుర్తింపుపొందిన సంస్థనుండి రేడియోలజీలో కనీసంఒక సంవత్సరపుడిప్లొమాతోడ్డు సర్టిఫికెట్ (111) ఒకసంవత్సరం అనుభవం వాంఛనీయం

డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ

9 ఒక ఇన్ఫర్మేషన్ అసిస్టెంటు వేతనం రు. 210-425 వయస్సు 22-30 సంవత్సరాలు అర్హతలు: (1) హిందీ ఆప్షనల్ సబ్జెక్టుగానూ, ఇంగ్లీషు కంపల్సరీ సబ్జెక్టుగానూ గం డిగ్రీ (11) పరకామైన హిందీలో వ్యాసాలు వ్రాయగలగాలి వాంఛనీయం (1) ప్రచురణల అమ్మకం చేయటంలోనూ, వాటిని రూపొందించటం తెలిసి వుండాలి (11) గ్రామీణ ఎస్టిమేట్సులు, పనస్కలు తెలిసి వుండాలి

సర్వే ట్రేనింగ్ ఇన్‌స్టిట్యూట్ హైద్రాబాదు

10 ఒక మెకానిక్ విత్ 5 వేతనం రు. 20-280 వయస్సు 1 1 73 నాటికి 18 28 సంవత్సరాలు వుండాలి అర్హతలు ఐ సి ఇంజన్లు వివిధభాగాలను పని చేయుండగం అనుభవం వుండాలి పెట్రోలు డీజిల్ ఇంజన్ల గేర్‌బాక్స్, క్లచ్, మిగిలిన విడిభాగాలను ఒకచోట చేయగలిగి వుండాలి మెకానికల్‌యం టిట్రైనింగ్‌మరియుప్రభుత్వ లేదా పేరుగాంచిన ప్రైవేట్ వర్క్‌షాప్‌లో యం టి రిపేయర్స్‌లో కనీసం ఐదు సంవత్సరాల అనుభవం వుండాలి. ఐదు టన్నుల బరువు మోయగల అన్ని రకాల వాహనాలను నడుపగలగాలి బరువైన వాహనాలను నడపటానికి అవసరమైన లైసెన్సు వుండాలి పర్వత ప్రాంతాల్లో నడుపగల లైసెన్సుగల వారికి ప్రాధాన్యత వుంటుంది హిందీ పరిజ్ఞానం వాంఛనీయం

డైరెక్టోరేటు జనరల్ ఆఫ్ అబ్జర్వేటరీస్, న్యూఢిల్లీ

11 గ్రేడ్ I మెకానిక్ ఒకరు (షెడ్యూలు కులాలకు) వేతనం రు 150-260 వయస్సు 18-30 సంవత్సరాలు. అర్హతలు (1) మెట్రిక్ లేదా సమానమైన పరీక్ష (11) ఇంజనీరింగ్ వృత్తిలో రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వంకాని యిచ్చిన క్రాఫ్ట్సుమన్‌షిప్‌లో సర్టిఫికెట్. (111) గుర్తింపబడిన వృత్తిలో మూడు సంవత్సరాల అనుభవం (ఒకటి రెండు సంవత్సరాల ప్రాక్టికల్ అనుభవం కలిగి, నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్టు కలిగిన అప్రెంటిస్ షిప్ కోర్సు, అనుభవం కలిగి మొత్తం 5 సంవత్సరాలు పున్న వ్యక్తులు అర్హులు)

పెలాజిక్ ఫిషరీ ప్రాజెక్టు కొచ్చిన్-16

12 ఒకమేట్. వేతనం: రు 470-680 బి వయస్సు: 30 సంవత్సరాలలోపు. అర్హతలు రెండవ వాడుగా కాంపిటెన్సీ సర్టిఫికెట్టు కంగి వుండడం వాంఛనీయం సర్టిఫైడ్ బోసన్‌గా చేసిన వట్టే నావలో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి

13 బోసన్ (ఒకడు) షెడ్యూల్డు కులం/తెగ అభ్యర్థి) వేతనం రు 300 320 వయస్సు 30 సంవత్సరాలు అర్హతలు (1) మెట్రిక్యులేషన్ లేదా దానితో సమానమైన పరీక్ష ఫిషింగ్ వెసల్‌లో రెండవవాడుగా మర్చెంట్ షిప్ మెరైన్ డిపార్టుమెంటుచే యివ్వబడిన కాంపిటెన్సీ సర్టిఫికెట్టు (11) బోసన్‌గానాని, లేక ఎసింగ్‌లో సెకండు హాండుగా ఒక సంవత్సరం అనుభవం

లోహాల ఇన్‌స్పెక్టరేట్, మురాద్‌నగర్

14. ఇద్దరు సూపర్ వైజర్లు (టెక్నికల్) గ్రేడ్ III (షెడ్యూల్డు జాతికి) వేతనం డిప్లొమా హోల్డర్లకు వేతనం రు 175-240 ఇతరులకు రు 150-240 వయస్సు 18 30 సంవత్సరాలు అర్హతలు ఫిజిక్స్ కెమిస్ట్రీ, మెకానికల్ లో బి యస్ సి

15 ఒక జూనియర్ పైంటిఫిక్ అసిస్టెంటు గ్రేడ్ II (షెడ్యూల్డు జాతికి) వేతనం రు 150-310 వయస్సు 18-30 సంవత్సరాలు అర్హతలు: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథమెటిక్స్‌లో బి యస్సి

డైరెక్టోరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్, అండ్ విజువల్ పబ్లిసిటీ, న్యూఢిల్లీ

16 ఒక జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటరు, (షెడ్యూల్డు కులానికి) శాశ్వతిక ప్రాతిపదికపై నియామకం వేతనం రు 150-300 వయస్సు 30 సంవత్సరాలలోపు అర్హతలు (1) హిందీఅదిమాన భాషగా డిగ్రీ (II) ఇంగ్లీషు నుండి హిందీలోకి హిందీనుండి ఇంగ్లీషులోకి అనువాదం చేయగల రెండు సంవత్సరాల అనుభవం వుండాలి హిందీ టైపు రైటింగ్ తెలిసివుండడం వాంఛనీయం

17 ఒక జూనియర్ టెక్నికల్ అసిస్టెంటు (సిల్కు స్క్రీన్ ప్రింటింగ్) వయస్సు 30 సంవత్సరాలు వేతనం. రు 210 420 అర్హతలు సిల్కుస్క్రీన్ ప్రింటింగ్ ఒక అంశంగా పెయింటింగ్ డెకొరేషన్‌లో ఐ టి ఐ, సర్టిఫికెట్టు కలిగి ప్రభుత్వ ఎస్టిమేట్ డిపార్టుమెంటులో గాని లేక ఎస్టబ్లిషుడ్ ప్రైవేట్ ఎస్టిమేట్ సంస్థలోగాని సిల్కు స్క్రీన్ ప్రింటింగ్‌లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి, లేక ప్రభుత్వ ఎస్టిమేట్ డిపార్టుమెంటులోగాని ఎస్టబ్లిషుడ్ ప్రైవేటు వస్త్ర సిల్క్ సంస్థలోగాని సిల్కు స్క్రీన్ ప్రింటింగ్‌లో కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి హిందీ తెలిసి వుండుట వాంఛనీయం

18 ఒక జూనియర్ టెక్నికల్ అసిస్టెంటు: (ఫ్రాడిక్షేషన్) (కేవలం శాశ్వతిక ప్రాతిపదికపైన మాత్రమే నియమింపబడతాడు) వేతనం రు 210 420. వయస్సు: 30 సంవత్సరాల లోపు. అర్హతలు కార్పెంటరీ/పాటరన్ మేకింగ్‌లో ఐ టి ఐ సర్టిఫికెట్టు వుండి ప్రభుత్వ ప్రచురణ సంస్థలో కాని, లేక ప్రతిష్ఠకలిగిన ప్రైవేటు ఎస్టిమేటింగ్ సంస్థలో కాని కర్ర, లోహపు ఫాబ్రికేషన్ పనిలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి లేక ప్రభుత్వ ప్రచురణసంస్థలో కాని లేక ప్రతిష్ఠగల ప్రైవేటు ఎస్టిమేటింగ్ సంస్థలో కాని, కర్ర లోహపు ఫాబ్రికేషన్ పనిలో ఐదు సంవత్సరాల అనుభవం కలిగి వుండాలి హిందీ పరిజ్ఞానం కలిగి వుండడం వాంఛనీయం

అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్‌లో రీజనల్ డైరెక్టోరేట్, కాన్పూరు

19 ఒక సర్వేయరు (వాటర్ అండ్ శేడరింగ్) (షెడ్యూల్డు జాతికి) వేతనం రు 320-430 వయస్సు: 30 సంవత్సరాలలోపు అర్హతలు. (1) మెట్రిక్యులేషన్, (11) వాటర్ లేడరింగ్ టెక్నాలజీలో కనీసం డిప్లొమా కలిగి వుండాలి కొంత ప్రాక్టికల్ అనుభవం కలిగి వుండడం వాంఛనీయం

ఫీల్డు లేబొరేటరీ, తేజ్‌పూర్

20 ఆరుగురు సీనియరు, జూనియరు అసిస్టెంట్లు, (ఒకటి షెడ్యూల్డు తెగకు), సీనియర్ పైంటింగ్, అసిస్టెంటు వేతనం: రు 320-575, జూనియర్ పైంటింగ్ అసిస్టెంటుకు రు, 210-420, వయస్సు 18-30 సంవత్సరాలు అర్హతలు ఎం ఎస్ సి పి జి యాంత్రికి/ మైక్రోబయాలజీ/ ఫిజిక్స్ బయోకెమిస్ట్రీ/ మాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ ఆపరేషనల్ రీసెర్చి లేక బి యస్ సి ఫిజియాలజీ/ మైక్రోబయాలజీ/ ఫిజిక్స్/బయో కెమిస్ట్రీ / మాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ ఆపరేషనల్ రిసర్చి రీసెర్చిలోనూ లేక టీచింగ్‌లో సీనియర్ పైంటింగ్ అసిస్టెంటు అయితే నాలుగు సంవత్సరాల అనుభవం రీసెర్చిలో జూనియర్ పైంటింగ్ అసిస్టెంటులైతే రెండు సంవత్సరాల అనుభవం వుండాలి.

మేథమెటిక్స్‌లేదా స్టాటిస్టిక్స్ ఎం ఎస్ సి లకు అవకేషనల్ రీసెర్చిలో అనుభవం వాంఛనీయం

ఇండో-టిబెటన్ బోర్డరు పోలీసు న్యూఢిల్లీ.

21 జూనియరు టీచరు వేతనం. రు 150-210, అర్హత లేకుండా వచ్చితి లేదా దానికి బదులు వేతనంలో గరిష్ఠ ఎరిమితి 10 శాతం యింటిఅద్దె అలవెన్సు యివ్వబడుతుంది పరిహద్దు ప్రాంతాల్లో నియమింపబడితే ఉచితంగా రేషన్లు వంట చెరకు యివ్వబడుతుంది. ఉచిత యూనిఫారం యివ్వబడుతుంది కొన్ని కిష్ట ఎత్తైన ప్రాంతాల్లో వుంటే వేతనంలో 20 శాతం నుండి 50 శాతం వరకు ప్రాంతియర్ అలవెన్సు యివ్వబడుతుంది అర్హతలు: (1) దేవనాగరి లిపిలో టైపింగ్ లేక దానికి సమానమైన టైపింగ్ పొంది డిగ్రీ కలిగి వుండాలి (11) శారీరక ప్రమాణం ఎత్తు 5'-7", వెడ్డు గాలి పీల్చుకుంటే 31½" గాలి పీల్చినతరువాత 33½" వుండాలి టీచింగ్ ప్రొఫెషన్‌లో తగినంత అనుభవం వుండాలి వయస్సు: 1973 మార్చి 1 వ తేదీ నాటికి 20-25 సంవత్సరాలు వుండాలి పని చేయవలసిన స్థలం భారతదేశంలో ఎక్కడైనా, ప్రత్యేకించి ఉత్తరప్రాంత సరిహద్దులో

ఆర్మమెంటు ఫ్యాక్టరీ యూనిట్ సెక్రటేరియట్, జబల్‌పూర్.

22 ఒక డ్రేసర్: (షెడ్యూల్డు కులానికి) వేతనం: రు 110 200 వయస్సు 18 25 సంవత్సరాలు అర్హతలు: సెమ్రిక్, డ్రాఫ్టమన్ షిప్‌లో ఐ. టి ఐ. సర్టిఫికెట్టు

మోడరన్ ఆర్ట్ నేషనల్ గాలరీ, న్యూఢిల్లీ

23 ఒక ప్రోగ్రాం అసిస్టెంటు వేతనం: రు 210 425. వయస్సు. 25 సంవత్సరాలు అర్హతలు. (1) గ్రాడ్యుయేట్ లేదా అంతకు సమానమైన అర్హత (11) మ్యూజియంలోగాని, లేక ఆర్ట్ గాలరీలోగాని లేదా అర్టు సంస్కృతిక సంస్థలోకాని లేక టి వి పెనలులోకాని లేక ఎ ఐ. ఆర్ లో కాని ఉపన్యాసాలు, కన్‌సార్టులు, ఫిలింషోలు వగైరా ఏర్పాటు చేయడంలో కనీసం మూడు సంవత్సరాల నిర్వహణానుభవం వుండాలి (1) ఆర్టిస్టులు సంగీత విద్వాంసులు పాకశాలలు, కళాకారులు, ఎత్రికలలో వ్యవహరించడంలో ఉత్సాహం, (11) హిందీలో టర్కింగ్ పరిజ్ఞానంవుండడం వాంఛనీయం

కలెక్టరేట్ ఆఫ్ కస్టమ్సు, మద్రాసు-1

24 ఇద్దరు ఎగ్జామినర్లు (ఎ జి) (షెడ్యూల్డు జాతులకు) వేతనం రు: 210-425 వయస్సు 1973 ఆగస్టు 1 వ తేదీ నాటికి 19 28 సంవత్సరాలు వుండాలి అర్హతలు ఇంటర్మీడియట్/హయ్యర్ సెకండరీ, లేదా దానికి సమానమైన పరీక్ష

సవరణ

సెంట్రల్ వాటర్‌అండ్ పవర్ కమిషన్, న్యూఢిల్లీ క్రింద నాలుగు ఎలక్షన్ ఇంజనీర్ పోస్టులకు సంబంధించి డి జి ఇ టి అంబ్ నెం. 25/73 క్రింద అయిదవ 12గా ప్రచురింపబడిన అడ్వర్టయిజ్‌మెంట్ యిందు మూలంగా రద్దుచేయబడింది.

ముఖ్య ప్రకటన

ఎలెక్ట్రానిక్స్ మరియు రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, బెంగుళూర్‌లో 40-570 370-900 330-480 మరియు 300-380 స్కేళ్ళలో మూలులోంద్రప్రభుత్వ అంగీకృతులు పొందే నాన్-గెజిటెడ్ ఆఫీసర్ల పదులు (400 స్కేలుకు మొత్తం వేతనం రు దాదాపు 780/-లు) పనిచేస్తున్నాయి ఈ సంస్థలో ప్రమాణంలో ఎక్కువైన అర్హత మరియు అత్యంతాభివృద్ధికైన, అనుభవమైన సాంకేతికులుండి పరికరాల రాడార్, కమ్యూనికేషన్ సిస్టంస్ అభివృద్ధి చేయబడుచున్నవి గుర్తింపబడిన యూనివర్సిటీలు/సంస్థలుండి ఎలెక్ట్రానిక్స్/టెలి కమ్యూనికేషన్/ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో బి ఇ/బి టెక్ డిగ్రీలు లేదా దానికి సమానమైన అర్హతలుంటే రక్షణ శాఖలో సుదీర్ఘమైన రాడార్ & కమ్యూనికేషన్స్ సిస్టంస్ అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలలో దాదాపు పదిసంవత్సరాలు పనిచేసి వృత్తిపరమైన ఎదుగుదల కలిగిన పదవీవిరమణ చెందిన ఇంజనీర్లకు కేంద్ర చర్యకు అవకాశం పుట్టింది సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగి వృద్ధి అవకాశాలకోసం అభ్యర్థులకిది పంచి అవకాశం పైనర్ సంవత్సరం చదివే విద్యార్థులుకూడా ఈ సదవకాశాన్ని వినియోగించుకో ప్రయత్నించవచ్చును అంటే డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులై చేసే ఇంటర్వ్యూకు పిలువబడుదురు

గరిష్ఠ వయోపరిమితి 35 ఎంవత్సరాలు షెడ్యూల్డుకులాలు/తెగలుచెందిన అభ్యర్థుల విషయంలో బడిండ్లవరకు మాజీ సైనికోద్యోగులను ప్రస్తుతం అమలులోవున్న నిబంధనలుచొరకు సడలింపుంటుంది పైన ఎవరింపబడిన అర్హతలన్నీ వున్నవారు దానిచే అభ్యర్థులు సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ 2-A/3 కుందన్‌మాన్షన్ అసఫాలీ రోడ్, న్యూఢిల్లీకి అప్లికేషన్ పంపుకోవచ్చు డైరెక్టర్ ఎలెక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, పి ఒ బాక్స్ నెం 5108 హైగ్రౌండ్స్ బెంగుళూర్-560001 వారికి ఒకరాయించాలి పీ పేరు నమోదుచేయించుకొన్న ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌నుండి సమానా అప్లికేషన్ పొందాలచ్చును/లేదా రాసీచేయబడ్డ ఇదివరకే ఉద్యోగాల్లోవున్నవారు అందునిర్దేశం చేసిన్దారిలో అప్లికేషన్లుపంపాలి ఇంటర్వ్యూకై పిలువబడిన అభ్యర్థులు సెకండ్‌క్లాస్ (అర్హిసరీ) రైల్వేవారీ/కన్సెషన్ వుంటే తిరుగు ప్రయాణపుధారీ ఒ పరిమితికి లోబడి ప్రయాణపుఖర్చులు యివ్వబడును టిక్కట్టు కొన్నందుకు సుంకాలు రైల్వే అధికారుల వద్దపొందిన సరుకు రశీదును అభ్యర్థులు పొందువరకారి రాకపోకలు పూర్తిఅయినతర్వాత ఆడిట్ అధికారుంచే బిల్లు ఆమోదించబడే షరతులలోబడి ప్రయాణపు ఖర్చులు చెల్లింపబడును

davp 591 (31)/73

బుధవారం 19-12-73 విశాలాంధ్ర 3

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ (రోడ్స్ అండ్ బిల్డింగ్స్)

సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి.)

ఏలూరు సర్కిల్: ఏలూరు

చిట్ టెండరు నోటీసు

నెం. 9/73-74 తేది 7-12-1973

ఈక్రింది పనికి యస్. యస్ కాంట్రాక్టు పారములో ఒక్కొక్కదానికి ఎదురుగా చూపబడిన క్లాసుక్రింద రిజిస్టరైన పి డబ్ల్యు డి (ఆర్ అండ్ బి) కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి (ఆర్ అండ్ బి.) ఏలూరు సర్కిల్ వారిచే ఏలూరులోని వారి కార్యాలయములో 24-1-1974 సాయంత్రం గం 3.30 బి. (బి యస్ టి) వరకు స్వీకరింపబడును తిరిగి అదేరోజు సాయంత్రం గం 3 40 బి (బి.యస్ టి) లోపు తెరవబడును

ఇతర డిపార్టుమెంటులో రిజిస్టరైన కాంట్రాక్టర్లు వారి రిజిస్ట్రేషన్‌ను ధృవపరచు పత్రమును టెండరు షెడ్యూళ్ళకు పెట్టుకొను అభ్యర్థనకు జతపరచి పంపాలి

ఎర్నెస్టుమనీ డిపాజిట్ లేకుండా వచ్చిన టెండర్లు విరాకరింపబడును

వ నెం	పని పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ డి డి రూపంలో	ఎర్నెస్టుమనీ డిపాజిట్ బ్యాంకు గ్యారంటీ రూపంలో	పని పూర్తిచేయు వలసిన కాలం	కాంట్రాక్టరు తరగతి
1	2	3	4	5	6	7	8
1.	కర్నూలు గుంటూరు రోడ్డుకు కి మీ 189 67 నుండి 234 18 వరకు ప్రత్యేక రిపేర్లు.	నర్సరావుపేట	రు 63/-	రు 2,000/-	రు 1,7 0/	12 నెలలు	1 నుండి III

టెండరు డాక్యుమెంట్లకొరకు టెండరు షెడ్యూళ్ళ ఖరీదును (ఎట్టి వరిస్థితిలోను తిరిగి ఇవ్వబడదు) "III అదర్ రెమిటెన్సెస్ హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్" వారిపేర పైన పనికి ఎదురుగా చూపబడిన విధంగా 10-1-1974 సాయంత్రం 5.00 గంటలకుగాని అలోపుగాని చెల్లించి ఆ చలానను దరఖాస్తుకు జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు డి. (ఆర్&బి) ఏలూరు సర్కిల్. ఏలూరువారికి పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును

టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకు దిమాండు డ్రాఫ్టులు అంగీకరించబడవు

టెండరు షెడ్యూళ్ళు 16-1-1974 నుండి 19-1-1974 వరకు సాయంత్రం 5.00 గంటలవరకు ఆఫీసు పనిచేసే రోజులలో మాత్రం జారీ చేయబడును

నోట్: టెండరుదారునికి టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు వారు సర్కిల్ ఆఫీసులో దొరకకపోతే తీసుకోవాలి

(సం.) కె. రామమోహన్‌రావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
(ఆర్&బి), ఏలూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులు, రహదారులు- భవనములు శాఖ

రాజమండ్రి రహదారులు, భవనములు
మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము

రేవులు బహిరంగ వేలము

1974-75 కవులు అమ్మకపు పకటన

1 1974-75 అనగా 1-4-'74 నుండి 31-3-'75 వరకు ఒక సంవత్సరము యీ దిగువ కిల్లాపిన బహిరంగ రేవులవద్ద సుంకము వసూలుచేసుకొను హక్కులు బహిరంగ వేలములో కాలువలు బహిరంగ రేవులు చట్టము II 1890 ననుసరించి యీ దిగువ పట్టికలో పేర్కొనిన స్థలములు తారీఖులలో పగలు 11 గంటలకు వేలము చేయబడును. ఇందులకు సంబంధించిన వివరములైన షరతులు మా కార్యాలయపు పని వేళలయందు అన్ని పని రోజులలో సంబంధించి తెలుసుకొనవచ్చును

నేడే చూడండి! కుతూహల రంగుల చిత్రం!
డాక్టరుబాబు

సుపుత్రుడు
తప్పక చూడండి!

బోర్డు చౌకబార్ అని పెట్టి ఇంతరేటు తీసుకుంటావ్? బోర్డు పెట్టినప్పుడు చౌకే! ఇప్పుడుదర్లు పెరిగాయి ఉంటే నాన్నూపాయలుకట్టు లేకపోతే .. పిండి రుబుల!

శ్రీకృష్ణపాలయామాం
మేమూ మనుషులమే!
నిర్మాత: వాసంతి
దర్శకత్వం: K.బాపయ్య

త్వరలో! ఉన్నతమధ్యవర్గీయుల లోగిళ్లలో!
ధనలక్ష్మీఫిలింస్ సమర్పించు
వీ యస్ ప్రొడక్షన్స్ వారి
మామంచి అక్కయ్య
శోభనబాబు
వాణిశ్రీ
నాగభూషణం
రాజబాబు
కె విజయ
శ్రీనారదఫిలిమ్స్ రిలీజ్
ఫోన్ 61313

సంధ్యాస్ టాకీస్ వారి
మనువు మనసు
మనసిచ్చిన ఆడదాని జీవితంలో చిచ్చురగిల్చిన వాడు కన్నకొడుకైనా క్షమార్హుడు కాడు.
నిర్మాత: త్రినాథరావు
దర్శకత్వం: కె.విశ్వనాథ్
సంగీతం: పి.పుల్లయ్య
తారకరామ రిలీజ్

వీలారాణి మొట్టమొదటి సారిగా హీరోయిన్‌గా నటించిన గొప్ప న్యూఏజ్ తెలుగు చిత్రం!
చేతనా వారి
గీత
A

ఎన్.ఎం.ఫిలింస్ వారి
ఏసుప్రభువు
కృష్ణమ్ కైనుక!
జయలలిత
పెన్నిరాజైనిర్మల
సంబియార్
జెమినీగణేశన్
భారీ తెలుగు వర్ణచిత్రం!
మా పాపములను భారి మిమ్ములను పవిత్రులను చేయడానికై దైవ పుత్రుడు మా వూరికి వస్తున్నాడు! చూసి తరించండి!
నిర్మాత: ఎన్.మృత్యుంజయ చెట్టియార్
అధ్యక్షత్వం: వి.ఎ.భాస్కర్
సంగీతం: పి.కుమార్
మాటలు: రాజశ్రీ
పూర్ణాంబీలీలా

పటిల్ బాడ్మింటన్ పోటీల ఫలితాలు

విజయవాడ, డిసెంబరు 17
రాజమండ్రి పేపర్‌మిల్స్ చెందిన శ్రీ యస్ కె జోషి వాత్సల్యమయ ఆంధ్ర బాడ్మింటన్ (పటిల్) టోర్నమెంట్ ఫైనల్స్ పాల్గొంటారు

ఎజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీ రంజన్‌రాయ్ సింగిల్స్‌లో రన్నర్‌గా నిలిచారు

ఫైనల్స్‌లో ఇరు పోటీలు గలిగాలు యిలావున్నాయి ఎడుమబుల్స్ డాక్టర్ వై ఆర్ ప్రసాద్ డాక్టర్ పి హరినాథ ప్రసాద్ (రాకినాడ) లు. గుంటూరుకు చెందిన రవి సుబ్బారావు, డాక్టర్ ఎ ప్రభాకర్‌లను ఓడించారు

లేడీస్ సింగిల్స్ కుమారి టి అపర్ణ 12-11 5-11, 11-7 స్కోరుతో టి. మాంచాలను ఓడించారు లేడీస్ డబుల్స్ కుమారి టి అపర్ణ, శ్రీమతి యం బిజాక్‌లు కుమారి వై రమాదేవి శ్రీమతి యం కుసుమకుమారి 11-14 15 తేడా ఓడించారు

మిక్స్‌డ్ డబుల్స్ టి అపర్ణ రవి సుకుమార్‌లు రంజన్‌రాయ్ సూర్యభానులను ఓడించారు

బాయిస్ సింగిల్స్ రంజన్‌రాయ్ 10-11, 15-4 స్కోరుతో శ్యామ్‌సుందర్‌పై గెలుపొందారు

బాయిస్ డబుల్స్ రంజన్‌రాయ్ శ్యామ్‌సుందర్‌లు ఎస్ పాదరెడ్డి, నాసీంపై గెలుపొందారు

గర్ల్స్ సింగిల్స్ రాజమండ్రికి చెందిన కె పద్మజ, గుంటూరు మహిళా కళాశాలకు చెందిన వై రమాదేవిని ఓడించారు

గర్ల్స్ డబుల్స్ కుమారి వై రమాదేవి, కుమారి స్వరూప్‌లు కుమారి సూర్యభాను ఇ ఇందిరలను ఓడించారు

వెటరన్స్ సింగిల్స్ అనంతపూర్ క్లబ్‌కు చెందిన శ్రీ ఎ నాగిరెడ్డి కర్నూలు క్లబ్‌కు చెందిన శ్రీ కె ఎస్ ఎస్ రెడ్డిలను ఓడించారు

వెటరన్స్ డబుల్స్ శ్రీ కె యస్ యస్ రెడ్డి డాక్టర్ యస్ కె ముఖర్జీలు శ్రీ ఎ నాగిరెడ్డి శ్రీ టి జి సుబ్బయ్యలను ఓడించారు

రాయ్ ప్రతిభ

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 16సంవత్సరాల రంజన్‌రాయ్ డాబుల్ సింగిల్స్, డబుల్స్ వుడు ఇలా సింగిల్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్స్‌కు చేరుకున్నాడు డాబుల్ సింగిల్స్ డబుల్స్ ఛాంపియన్‌షిప్ పాల్గొంటాడు

సభలు - సమావేశాలు

ఖమ్మంజిల్లా రమ్యానిర్మాణ సమితి సమావేశం ఈ నెల 23 24 తేదీలలో ఖమ్మంలోని మార్క్స్ భవనంలో జరుగుతుంది 23వ తేదీ ఉదయం 12 గంటలకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమల్ల గిరిప్రసాద్ రాజకీయ పరిస్థితిపై నివేదిక యిస్తారు

గుంటూరులో నాటికల పోటీలు

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యాన

గుంటూరు డిసెంబరు 18
రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యాన నాటికల పోటీలు గుంటూరు దారతియ విద్యాభవన్ ఆడిటోరియంలో ఈ నెల 14 వ తేదీ సాయంత్రం ప్రారంభమయ్యాయి ఎనిమిది క్లబ్‌వు పాల్గొన్నారు శ్రీ యస్ కె, వి అనంత అధ్యక్షత వహించారు

పోటీలను శ్రీ అనుపమా పిక్చర్స్ దర్శక నిర్మాత శ్రీ కె వి రెడ్డి ప్రారంభించారు

కల్చరల్ కార్యదర్శి శ్రీ జి రమణారావు (యస్ ఇ ఒ గుంటూరు) డివిజన్ ముఖ్య అతిథులను, వక్తలను వేదికపై కిఆహ్వానించి పూలమాలలు వేశారు

క్లబ్ కార్యదర్శి శ్రీపి జియ్యర్ ప్రారంభంలో కార్యదర్శి నివేదికను చదివారు

ప్రముఖ సినీ నటులు శ్రీ కె జగ్గయ్య మాట్లాడుతూ, ఆర్ టి ఆర్ సి వుద్యోగుల కళాత్మక శక్తిని అభినందిస్తూ కళ కేవలం ఆనందంకొరకే అను వాదాన్ని నిజంకాదని సామాజిక అభ్యుదయం కళల ద్వారానే సాధించవచ్చు సాధ్యమని పేర్కొని కళాత్మక విలువలను పెంపొందించుకొనటం నిరంతర కృషి, దీక్షవల్లనే సాధ్యమని అన్నారు

శ్రీ పల్లం నరసింహారావు మాట్లాడుతూ పోటీలలో బహుమతుల కొరకు కాక్షతయం ఎడనాడి, ప్రతిభా శక్తులను పెంపొందించుకొనుటలో కృషి చేయాలని అన్నారు

ఆర్ టి ఆర్ సి సంస్థలో పనిచేయుచున్నందిరోత్రప్రతిపాత్రను పోషించగల ప్రతిభావంతులున్నారని అంటూ వారిలో కొందరు అనుపమా పిక్చర్స్ వారు నిర్మిస్తున్న భూమి కోసం చిత్రంలో ప్రతిభావంతంగా నటిస్తున్నారని ప్రశంసించారు

భూమికోసం చిత్రంలో నాయిక పాత్రను నటిస్తున్న నూతనతారి కుమారి కె యస్ ప్రభ సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా స్వాంగ సుందరంగా ప్రదర్శించిన సావనీర్‌ను ఆవిష్కరించారు

రీజినల్ మేనేజర్ శ్రీ పి. వి కృష్ణయ్య వందన సమర్పణ చేసిన తర్వాత నాటికల పోటీలు ప్రారంభమయ్యాయి

శ్రీరామ విభాగం హైదరాబాద్ నిటి డివిజన్‌వారు 'స్వయంకృతం' అను నాటికను, పశ్చిమగోదావరి డివిజన్‌వారు అనివార" అను నాటికమరునవత్తరంగా ప్రదర్శించారు

ఇది సందర్భంగా అనంతపోటీలు శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్నాయి (వి. వి)

శ్రద్ధాంజలి

మా ప్రియతమ యజమానులు (డైరెక్టర్ పూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్) శ్రీ గ్రంధి కామరాజుగారి సమక్షి శ్రీమతి గ్రంధి సత్యవతిగారు ది 8-12-73 న వారి కుటుంబ సభ్యులను దుఃఖసాగరములో వదిలి స్వర్గస్థులైనారు వారి కుటుంబ సభ్యులతోపాటు కిటారాన్ని మేము కూడా పాలు పంచుకొంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాము ఇట్లు
పూర్ణా పిక్చర్స్ స్టాఫ్ - విజయవాడ

శ్రద్ధాంజలి

మా ప్రియతమ యజమానులు (డైరెక్టర్ పూర్ణా కన్సరన్స్) శ్రీ గ్రంధి కామరాజుగారి సమక్షి శ్రీమతి గ్రంధి సత్యవతిగారు ది 8-12-73 న వారి కుటుంబ సభ్యులను దుఃఖసాగరములో వదిలి స్వర్గస్థులైనారు వారి కుటుంబ సభ్యులతోపాటు కిటారాన్ని మేము కూడా పాలు పంచుకొంటూ వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాము ఇట్లు
ఊర్వశి, మేనక థియేటర్స్ స్టాఫ్ - విజయవాడ

బెణుకు వెక్షణం తగిలాయింది!
AMRUTANJAN Pain Balm
అమృతాంజనం
తలనొప్పి, బలుపు, ఇతర బాధలను నిరపాయంగా వప్పున పోగొడుతుంది
చెవులు కండరాల నొప్పి, పట్టునొప్పి, తలనొప్పి, బలుపులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి బాధగా వున్నదోట అమృతాంజనం రాయండి తక్షణం బాధ మాయమవుతుంది అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదా చేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది
అమృతాంజనంలో 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్
AM/1578

తప్పక చూడండి!
పసి హృదయాలు
నిర్మాత: యండమూరి కాళీదాసరావు

Raka PENS & BALL PENS
MANUFACTURED BY ASHOK TRADING CO
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10
REQUIRED STOCKISTS IN EVERRY CITY

శ్రద్ధాంజలి
మా పూజ్యురాలైన ఆదర్శగృహిణి శ్రీమతి గ్రంధి సత్యవతమ్మగారు
(శ్రీ జి కామరాజుగారి సతీమణి)
8-12-73 వ తేదీ ఎరమవ దిందారు వారిఆత్మకు శాంతిని ప్రసాదించవలసి భగవంతుని ప్రార్థిస్తూఉన్నాము వారికుటుంబానికి మా గాఢసంతాపాన్ని తెలుపుకుంటున్నాము ఇట్లు,
పయిడిమర్రి,
శ్రీ మహేశ్వరిమూవీస్,
మద్రాసు

అందమయిన అచ్చు పనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
విజయవాడ - 4
ఫోన్: 75802

ఒక క్రొత్తరకపు అద్భుతమైన
ఆర్గానోఫాస్ఫేటిక్ పురుగుల మందు
హెగ్‌సిన్‌ఫాస్-20% E.C.
ఇతర ఫాస్ఫేటిక్ పురుగుల మందులను ఉపయోగించుటను మార్చుకొనండి.
హెగ్‌సిన్‌ఫాస్‌ను ఉపయోగించండి.
ఎందుకనగా ఇది మిక్కిలి శక్తివంతమైనదియు పలురకములైన పురుగులను నాశనముచేయును శక్తివంతమై పనిచేయుచున్నది దీనిని ఉపయోగించుటవలన మీరు అసంతృప్తిపడరు. దీనిని మీరు మిక్కిలి ఆశతో కోరెదరు
అన్ని పైర్లరకములకు ప్రత్యేకముగా
ప్రత్తి
వరిపైరు
పండ్ల రకములు
అన్ని రకములైన పురుగుల మూలమున కలుగు ఆపదలను నిర్మూలించుచున్నది
మీకు కావలసినది కొనుటకు ముందుకు రండి
HEXAMAR
తయారుచేయువారు
భారత్ పల్వరైజింగ్ మిల్స్ ప్రయివేట్ లిమిటెడ్.
హెక్సామార్ హవుస్, 1074, టి. హెచ్. రోడ్, మద్రాసు-19
హెడ్ ఆఫీసు: హెక్సామార్ హవుస్, బొంబాయి-25
బ్రాంచీ గుంటూరు-4 - రైయిమారు
క్రింది నిలాసములోకూడా దొరకును
M/S. అన్‌బిన్‌వాల్ & కంపెనీ లిమిటెడ్
కార్పి, కళ్ళికోట, ఆరైపుత్రై, తిరువనంపురము
SUBHODAYA

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి; టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్, అనంతపూర్ వారి కార్యాలయము

చిట్ టెండరు నోటీసు

నెం. 3472 యం. తేదీ 3-12-1973

ఈక్రింద తెలియజేయబడిన పనులు చేయుటకు రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి (జి ఒ యం యస్ నెం 1077 తేది 10-7-19667 ప్రకారం రిజిస్టరైనవారు) విడిగా సీలుచేసిన టెండర్లు లంసమ్ ఫారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి, టి బి పి హెచ్ యల్ సి సర్కిల్ వారిచే 11-1-1974 సాయంత్రం 3 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రూపాయలలో	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఇయండి ఈ క్రింద వీయబడిన హెడ్‌లకు జమకట్టవలసిన ఆఫీసర్ పేరు	టెండరు షెడ్యూళ్ళకు దాఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ	షెడ్యూళ్ళు నమ్మాయి ప్రారంభమగు తేదీ	పని పూర్తి చేయవలసిన కాలం	టెండరు పెట్టదగిన అర్హత గల్గిన క్లాసు కాంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7	8	9
1)	అలూరు సబ్ డ్రాంచి కెనాల్‌కు 28 218 కి. మీ వద్ద అండర్ టనెల్ నిర్మాణము	రు 3,800/-	రు పై 20-00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి గుంతకల్ డ్రాంచి కెనాల్ డివిజన్ గుంతకల్	8-1-74	7-1-74 నుండి 8-1-74	6 నెలలు	క్లాసు I, II, III సివిల్ కాంట్రాక్టర్లు

2) టెండర్లు 11-1-1974 న సాయంత్రం గం 3 10 వి లకు తెరువబడును అప్పుడు టెండరుదార్లు లేక వారి ఏజెంట్లు హాజరుకావచ్చును

3) టెండర్లు నిర్ణీతపారంలో పెట్టాలి నిర్ణీత టెండరు ఫారములకొరకు పైన తెలిపిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదును "పి డబ్ల్యు III అకౌంట్ తెమ్మెన్సెస్" హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి, గుంతకల్ బ్రాంచ్ కెనాల్ డివిజన్, గుంతకల్‌పోస్టు వారి పేరు జమకట్టి ఆ రసీదును దరఖాస్తుకు జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి టి బి పి హెచ్ యల్ సి సర్కిల్, అనంతపూర్ వారికి పైన తెలిపిన కాలంలో అందే పొందవచ్చును టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు

4) టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు అట్లు పోస్టులో కావలసినవారు వారి దస్తాలో పోస్టుద్వారా పంపమని వ్రాయాలి అట్లు పోస్టుద్వారా పంపమని వ్రాసిన వారు టెండరు షెడ్యూలు ఖరీదునకు అదనంగా రు 4.00 (నాలుగు రూపాయలు మాత్రం) చెల్లించాలి టెండరు డాక్యుమెంట్లు పోయినా లేక అలక్ష్యంగా చేరినా యీ క్రింది సంతకందారు బాధ్యులుకారు

5) పైన తెలియనరచబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌ను రెవెన్యూ డిపాజిట్స్ హెడ్‌కు జమకట్టి ఆ చెలాన్ రసీదును టెండరుతో జతపరచి పంపాలి.

6) టెండరుదారు ఇన్‌కంటాక్స్ పెర్మనెంట్ సర్టిఫికేట్‌ను టెండరుకు జతపరచి పంపాలి అట్లు పంపనిచో టెండర్లు నిరాకరింపబడవచ్చును

7) ఎట్టికారణము తెలుపకనే టెండర్లు పాక్షికంగాగాని లేదా పూర్తిగాగాని నిరాకరించుటకు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారు కలిగి ఉన్నారు.

8) అతిలాసగల టెండరుదార్లు జి ఓ యం యస్ నెం 1047 తేది 10-7-1967 ప్రకారం కాంట్రాక్టర్‌గా రిజిస్టరైనట్లు రృవపత్రమును వారు టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపాలి.

(సం.) టి. నబిసాహెబ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు డి హెచ్ యల్. సి. సర్కిల్,
అనంతపూర్.

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామచంద్రారెడ్డి ముద్రణ: స్వర్ణాంధ్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R: No.1198/57